క్లుప్తంగా

రఘురామకృష్ణరాజు వ్యాఖ్యలు దారుణం

నిడదవోలు : దళిత సోషల్ ముక్తిమంచ్ జాతీయ నాయకుడు, ప్రజల హక్కుల కోసం పోరాడిన వి.శ్రీనివాసరావుపై దురుణంగా అసభ్యకర దూషణలు, బెదిరింపులకు పాల్పడిన ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జువ్వ ల రాంబాబు శుక్రవారం డిమాండ్ చేశా రు. రఘురామకృష్ణరాజుకు ఓటు అనే శక్తి వంతమైన ఆయుధం ద్వారా ప్రజలు తగిన బుద్ధి చెపుతారని రాంబాబు హెచ్చరించారు. శ్రీనివాసరావుకు వెంటనే రఘురామకృష్ణరాజు క్షమాపణ చెప్పాలని రాంబాబు డిమాండ్ చేశారు.

తలారి పరామర్శ



ఎస్ ముప్పవరంలో రామసుబ్బారాయుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే తలారి

చాగల్లు: ఎస్.ముప్పవరం మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు కాశీవర్జుల రామసుబ్బారాయుడుని మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్చార్జి తలారి వెంకట్రావు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల ఆయన ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎస్ ముప్పవరంలో రామసుబ్బారాయుడు నివాసంలో ఆయన్ను తలారి వెంకట్రావు పరామర్శించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంద్రోతు సురేంద్రకుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్టా కొండలరావు, సర్పంచులు ముప్పిడి మహాలక్ష్ముడు, కుడప రాంబాబు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, గేడా శ్యామ్, ఇంటి వీర్రాజు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ మండల స్థాయి విస్తృత సమావేశం



వైఎస్సార్ సీపీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న వెలగా శ్రీరామమూర్తి

గోపాలపురం: గోపాలపురం వైఎస్సార్ సీపీ మండల విస్తృతస్థాయి సమావేశం శనివారం స్థానిక కేఎస్ రెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్టు గోపాలపురం మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి తెలిపారు. శుక్రవారం స్థానిక కూసం రామమోహన్‌రెడ్డి నివాసం వద్ద నిర్వహించిన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలస్థాయి సమావేశానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు జక్కంపూడి రాజా, మాజీ రాష్ట్ర హోం, పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు తానేటి వనిత హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలశాఖ అనుబంధ కమిటీలు, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని శ్రీరామమూర్తి పిలుపునిచ్చారు.

బాల్యవివాహాలపై అవగాహన కల్పించాలి

దేవరపల్లి: బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ఐసీడీఎస్ సిబ్బందికి సూచించారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన బచావో బేటి.. పడావో కిషోరి వికాసం కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి, పౌష్టికాహారం అందజేశారు. ఐసీడీఎస్ పీడీ కె.విజయకుమారి, ఐసీడీఎస్ పీఓ కె.నాగలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు కె.సుధారాణి, ఎంపీడీఓ ఎస్. వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, ఎంఈఓ కెఆర్ఎస్ఎస్‌వి అప్పారావు పాల్గొ న్నారు. అనంతరం కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన తీవ్రవాదుల దాడిలో మృతి చెందిన మృతులకు రెండు నిముషాలు మౌనం వహించి సంతాపం తెలిపారు.

భూసార పరీక్షలు చేయించాలి

గోపాలపురం: భూసారం తెలుసుకుని, సంరక్షించేందుకు రైతులు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవశాయశాఖ అధికారి ఎస్ మాధవరావు అన్నారు. గోపాలపురం మండలం చిట్యాల రైతు సేవా కేంద్రం వద్ద శుక్రవారం జిల్లా వ్యవశాయశాఖ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ మేనెల 15వ తేదీలోగా జిల్లాలో మట్టి నమూనాలు సేకరించాలని ఆదేశించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ కె జయరామలక్ష్మి, నాలుగు డివిజన్ల ఏడీఏలు పాల్గొన్నారు.

సాగునీటి కోసం ఇక్కట్లు

- ఆధునీకరణకు నోచుకోని మధ్యతరహా, చిన్న కాలువలు
- చెత్తాచెదారంతో పూడుకుపోయిన పంట కాలువలు
- బోర్లపై ఆధారపడి సాగు చేస్తున్న శివారు ఆయకట్టు రైతులు
- అన్నదాతల ఆవేదనను పట్టించుకోని అధికారులు



అన్నవరప్పాడులో పిచ్చిమొక్కలు, వ్యర్థాలతో నిండిన బ్రాంచ్ కెనాల్



పెరవలిలో ఆక్రమణకు గురైన భూపయ్య కాలువ

పెరవలి: డెల్టాలో సాగు నీటి ప్రవాహానికి అడుగడుగునా అడ్డంకులే, పంట కాలువలు పూర్తిస్థాయిలో ఆధునీకరణకు నోచుకోకపోవడంతో శివారు భూములకు సక్రమంగా సాగునీరందడం లేదు. ఆధునీకరణ పనులు కేవలం ప్రధాన కాలువలకే తప్ప మధ్యతరహా, చిన్న కాలువలు చేపట్టడం లేదు. దీంతో సాగునీటి సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యతరహా, చిన్న కాలువలన్నీ గుర్రపుడెక్క, తూడు, వ్యర్థాలతో నిండిపోయాయి. ఆక్రమణలు కూడా ఎక్కువకావడంతో కాలువలు కుంచించుకుపోయి ఎక్కడికక్కడ పూడుకుపోయాయి. అధికారులు మాత్రం కాలువలు తవ్వటానికి, చెక్ డ్యామ్‌లకు తలుపులు బిగించడానికి సుమారు రూ.2 కోట్లు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించారు. ఇప్పటి వరకు నిధులు విడుదల కాలేదు. దీంతో కాలువల ఆధునీకరణలో జాప్యం నెలకొంది.

అస్తవ్యస్తంగా కాలువలు

పెరవలి మండలంలో ప్రధాన కాలువలతో పాటు మధ్యతరహా, చిన్న కాలువలు 69 ఉన్నాయి. వీటిలో అధికశాతం ఆక్రమణకు గురవడంతోపాటు తూడు, గుర్రపుడెక్క, వ్యర్థాలు, పూడికలతో నిండి ఉన్నాయి. ఏటా ఈ కాలువలను తవ్వి ఆధునీకరిస్తారని రైతులు ఎదురు చూడటమే కాని పట్టించుకున్న నాథుడే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యతరహా, చిన్న కాలువలపై పెరవలి మండలం పరిధిలో 34వేల ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉంది. ఈ కాలువలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. ముఖ్యంగా ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడు, పెరవలి గ్రామాల నుంచి ప్రవహించే గరప కాలువ, వైర్ కాలువ, కాపవరం కాలువ, ఆచంట కాలువ, బ్రాంచ్ కెనాల్ ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. కాకరపర్రు నుంచి ప్రారంభమైన గరప కాలువ పెరవలి, కాపవరం, ఖండవల్లి, పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలంలోని తూర్పువిప్పర్రు, ఏలేటిపాడు, పేకేరు గ్రామాల నుంచి పెనుగొండ మండలంలోకి ప్రవేశిస్తాయి. కాలువలు మొదటిలోనే ఆక్రమణకు గురవడం, చెత్తాచెదారాలతో పూడుకుపోయి ఉండటం వలన దిగువ గ్రామాల పంట భూములకు సాగు నీరు ఎలా అందుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలువలపై ఒక్క పెరవలి మండలంలోనే 4,500 ఎకరాలకు పైగా సాగునీరు అందించాల్సి ఉన్నా కేవలం 2,500 ఎకరాలకు మాత్రమే సక్రమంగా నీరు అందుతుందని చెబుతున్నారు. కాపవరం, ముక్కామల భూములకు కాలువల ద్వారా చుక్కనీరు రాక రైతులు బోర్లపైనే సాగు చేసుకుంటున్నారు.

రబీ సాగుకు తీవ్ర ఇక్కట్లు

అధికారులు పట్టించుకోకపోయినా సాగునీటి కోసం కాలువలను తామే బాగుచేసుకుంటున్నామని, ఖరీఫ్ పంటకే తప్ప రబీ పంటకు నీరు అందడం లేదని రైతులు చెబుతున్నారు. ఏటా ఈ కాలువల ద్వారా సాగునీరు అందకపోయినా పంట సాగు చేసినందుకు నీటితీరువా చెల్లిస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు మధ్యతరహా, చిన్న ఈ కాలువల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ కాలువలు గ్రామాల మధ్య నుంచి ప్రవహించటం వలన గృహవాసులు ఎక్కడికక్కడ చెత్తాచెదారం వేయటం వలన వ్యర్థాలతో పూడుకుపోతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.

అంచనాలు ఇలా

పెరవలి మండలంలో మధ్యతరహా, చిన్న కాలువల పూడికతీత పనులకు రూ.1.20 కోట్లు అంచనాలు వేసారు. తూడు, గుర్రపుడెక్క తొలగించేందుకు రూ.35 లక్షలు, డ్యామ్‌ల వద్ద షట్టర్లు, గేట్లు, ఇతర పనులకు రూ.15 లక్షలు అంచనాలు వేసి ఉన్నతాధికారులకు పంపించారు. ఈ పరిస్థితుల్లో నిధులు మంజూరైతే పనులు చేపడతామని అధికారులు అంటున్నారు. ఇప్పటికే కాలువలు కట్టివేయడంతో పనులు ఎప్పుడు చేపడతారని రైతులు ప్రశ్నిస్తున్నారు.



ఖండవల్లిలో పూడుకుపోయిన ఖండవల్లి ఛానల్



పెరవలిలో వ్యర్థాలతో నిండిన గరప కాలువ

బోర్ల ద్వారా పంటల సాగు



పెండ్యాల పంపింగ్ స్కీమ్ ద్వారా నీరు రావడం లేదు. బోర్ల ద్వారా పంటలను సాగు చేస్తున్నాం. కాలువలు పూడుకుపోయి శివారు భూములకు సాగునీరు రావటం లేదు. ఏటా కాలువల్లోని పూడిక తీస్తారని ఆయకట్టు రైతులంతా ఎదురు చూడటమే తప్ప అధికారుల నుంచి స్పందన లేదు. – కరుటూరి వెంకటకృష్ణారావు, రైతు, ఉసులుమర్రు

నిధులు విడుదలైన వెంటనే అభివృద్ధి పనులు



పెరవలి మండలం పరిధిలో కాలువల ఆధునీరణ పనులు చేపట్టడానికి రూ.1.70 కోట్లు అంచనాలు రూపొందించి, ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. ప్రభుత్వం నుంచి నిధులు, అనుమతులు మంజూరైన వెంటనే అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. – బాలమురళీకృష్ణ, ఇరిగేషన్ ఏఈ, పెరవలి

వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుల నియామకం



కాకర్ల వెంటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు



వంబోలు పోశిబాబు, జిల్లా యాక్టివ్ కార్యదర్శి

నిడదవోలు : వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులను శుక్రవారం నిడదవోలు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు ప్రకటించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడిగా పెరవలి మండలానికి చెందిన వీరమల్లు సత్యనారాయణ, జనరల్ సెక్రటరీగా కోర్ల ఉదయభాస్కర్, ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శిగా పెంద్ర పొచ్చేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్‌కే ఖాన్‌బాషా, యాక్టివిటీ సెక్రటరీగా యాళ్ల రామారావు, యాక్టివిటీ సెక్రటరీగా చోల్ల శ్రీనివాస్, పార్టీ స్పోక్స్‌పర్సన్‌గా కుచ్చులపాటి కుమార్‌ను నియమించినట్లు శ్రీనివాస్ నాయుడు పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా కాకర్ల వెంటేశ్వరరావు

తాళ్లపూడి: వైఎస్సార్ సీపీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు పోచవరానికి చెందిన కాకర్ల వెంటేశ్వరరావును తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారని ఆయన శుక్రవారం తెలిపారు. ఆయన ఇప్పటి వరకు మండల కన్వీనర్‌గా పనిచేసారు. తాళ్లపూడికి చెందిన వంబోలు పోసిబాబును వైఎస్సార్ సీపీ జిల్లా యాక్టివ్ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా వారు కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



తిమ్మరాజుపాలెంలో పల్లారావును అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు

పల్లారావును అభినందించిన పార్టీ శ్రేణులు

నిడదవోలు రూరల్: వైఎస్సార్ సీపీ నిడదవోలు మండల అధ్యక్షుడిగా అయినీడి పల్లారావును మూడోసారి నియమించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం తిమ్మరాజుపాలెంలోని పల్లారావు నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, సర్పంచులు కొండపల్లి శ్రీనివాస్, కారింకి అన్నవరం, వెలగన నరేష్, ఎంపీటీసీ సభ్యుడు బయ్యే కృష్ణబాబు, నాయకులు పులుమంతుల రామారావు, నాగిరెడ్డి సత్తిపండు, బయ్యే విజయ్, సింగులూరి వెంకటేశ్వరరావు, పట్టణ కౌన్సిలర్లు దాకే అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జుట్టా కొండలరావు



చాగల్లు: వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చాగల్లుకు చెందిన జుట్టా కొండలరావు (ఏడుకొండలు) నియమితులయ్యారు. కొండలరావు గతంలో మండల పార్టీ గౌరవ అధ్యక్షుడిగా పనిచేశారు. కొండలరావు నియామకంపై పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటు

- జిల్లా కమిటీల్లో పలువురికి ప్రాధాన్యత
- పార్టీ శ్రేణుల్లో ఆనందం

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాలకు జిల్లా కమిటీల్లో గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన నేతలకు ప్రాధాన్యత కల్పించారు. ఈ మేరకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. పార్టీ ఆవిర్భావం నుంచి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు జిల్లా కమిటీలో కీలక పదవులు దక్కడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పలు విభాగాలకు అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శులుగా నియమితులయ్యారు. తమకు పార్టీలో ప్రాధాన్యత కల్పించిన పార్టీ అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, పదవులు రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు తానేటి వనితకు వారు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారన్నారు. పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చి జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేస్తామని వారు తెలిపారు. గడా జగదీష్ (జిల్లా అధికార ప్రతినిధి), పఠాన్ అన్సర్ బాషా(జిల్లా ప్రధాన కార్యదర్శి), బొండాడ వెంకన్నబాబు (జిల్లా ఉపాధ్యక్షుడు), పోతిరెడ్డి నాగరాజు (జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి), కుసులూరి వెంకటసతీష్(జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి), దుగ్గిరాల రమేష్ (జిల్లా కార్యదర్శి), ముప్పిడి వెంకటరత్నం (జిల్లా కార్యదర్శి) నియమితులయ్యారు.



మాజీ హోంమంత్రి తానేటి వనితకు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేస్తున్న జిల్లా కార్యదర్శి ముప్పిడి వెంకటరత్నం





గడా జగదీష్, జిల్లా అధికార ప్రతినిధి | పఠాన్ అన్సర్ బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి | బొండాడ వెంకన్నబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు





పోతిరెడ్డి నాగరాజు, జిల్లా ఆర్గనైజేషన్‌కార్యదర్శి | కుసుకూరి వెంకటసతీష్, జిల్లా ఆర్గనైజేషన్‌కార్యదర్శి | దుగ్గిరాల రమేష్, జిల్లా కార్యదర్శి

తానేటి వనితను కలిసిన ముప్పిడి వెంకటరత్నం

నల్లజర్ల: వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శిగా నల్లజర్ల మండలం పోతవరానికి చెందిన సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకుడు, అడ్వకేట్ ముప్పిడి వెంకటరత్నంను నియమిస్తూ రాష్ట్ర కమిటీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కష్టపడే వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాజీ హోంమంత్రి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, గోపాలపురం నియోజకవర్గ సమన్వయకర్త తానేటి వనిత ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఉగ్రదాడిపై పౌర సంఘాలు, ముస్లింల నిరసన



కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు



చాగల్లులో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నిడదవోలు : జమ్మూ కశ్మీర్‌లో పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని గణపతి జంక్షన్‌లో పౌర సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిరసన వ్యక్తం చేశారు. కొవ్వొత్తులు వెలిగించి ఉగ్ర దాడి మృతులకు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పౌర సంఘాల నాయకులు జువ్వల రాంబాబు, పట్టణ తాపీ పనివారల సంఘం అధ్యక్షుడు కారింకి వెంకటేశ్వరరావు, ముతవల్లి అజీజ్‌భాషా, గంటి కృష్ణ, ఎస్‌కే ఫాషా, దయామణి, బొచ్చా కృష్ణ మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇస్లాం శాంతిని బోధిస్తుందని చెప్పారు. భారతదేశంలోని ముస్లింలందరూ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. దాడి ఘటనలో మృతిచెందిన వారికి ఈసందర్భంగా సంతాపం తెలిపారు.

ముస్లింల శాంతి ర్యాలీ

చాగల్లు: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన దాడికి నిరసిస్తూ చాగల్లు ఇస్లాంపేట జామియా మసీదులో శుక్రవారం నమాజ్ అనంతరం ముస్లింలు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని, ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు భారతదేశ ముస్లిం సమాజం తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే షరీఫ్, ఎండీ తన్వీర్ అహ్మద్, బాబుబేగ్, అల్తాఫ్ అహ్మద్, సర్దార్ పాషా, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఉగ్రవాద చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలి

నిడదవోలు రూరల్: కశ్మీర్ ఉగ్రవాద చర్యను ఖండిస్తూ నిడదవోలు మండలం సమిశ్రగూడెం రాయల్ మసీదు వద్ద శుక్రవారం ముస్లింలు నమాజు అనంతరం నిరసన వ్యక్తం చేశారు. హిందూ, ముస్లిం ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాద చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎండీ అక్రం, మైనార్టీ నాయకులు ఎస్‌కే సుబేదర్, ముస్లింలు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



వేగేశ్వరపురంలో పదో తరగతి ఫలితాలపై ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఈవో, సర్పంచ్ తదితరులు

తాళ్లపూడి: వేగేశ్వరపురంలోని కేఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. షేక్ బుష్రా 580 మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా సర్పంచ్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులందరూ ప్రభుత్వ పాఠశాల్లో తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఈవో, ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ బాలమణి, సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, ఎంఈఓ 2 సీహెచ్ నెహ్రూజీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేస్తాం



కొవ్వూరులో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో తలారి వెంకట్రావును సత్కరిస్తున్న నాయకులు

నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు

కొవ్వూరు: వైఎస్సార్ సీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు గ్రామస్థాయి కమిటీల నియమాకంతో పాటు మండల అనుబంధ విభాగాల నియామకం చేపడతామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు ప్రకటించారు. నూతన మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ పార్టీ అధ్యక్షుడితో పాటు జిల్లాలో వివిధ అనుబంధ విభాగాల్లో పదవులు దక్కించుకున్న నాయకులు వెంకట్రావుని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు వెంకట్రావుకి శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. అనంతరం శుక్రవారం పట్టణంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో కష్టపడి పనిచేస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకి పార్టీ గుర్తింపునిస్తుందన్నారు. త్వరలోనే మండల పార్టీ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. పార్టీ శ్రేణులతో చర్చించి గ్రామాల్లో పర్యటిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంఠమణి రమేష్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి అన్నవరం, మండల పార్టీ అధ్యక్షుడు వెంపాటి సురేష్‌కుమార్, తాళ్లపూడి, చాగల్లు మండల పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి నాగేశ్వరరావు, మట్టా వెంకట్రావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జుట్టా ఏడుకొండలు, యాక్టివిటీ సెక్రటరీగా వంబోలు పోసిబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి గంగాధర శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, బొర్రా కృష్ణారావు, ఇంటి వీర్రాజు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు తోట రామకృష్ణ, పెద్దేవం సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, నామా ప్రకాశం పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

దేవరపల్లి: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జె.సతీష్ అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినం సందర్భంగా శుక్రవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మలేరియా వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటి వద్ద మురుగు నీటి కుంటలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. 2030 నాటికి మలేరియా వ్యాధిని పూర్తిగా అరికట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చినట్టు చెప్పారు. సీహెచ్‌ఓ ఎ.చిన్నికృష్ణుడు, వైద్యారోగ్య, 104 సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు దోమల నిర్మూలన కీలకం

నల్లజర్ల: ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి కాకుండా ఉండేందుకు నీటి నిల్వలు లేకుండా చేయాలని పోతవరం పీహెచ్‌సీ డాక్టర్ వెంకట్రావు అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినం సందర్భంగా శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమలతో ప్రాణాంతక వ్యాధుల వ్యాప్తి

ఉండ్రాజవరం: మలేరియా అంతం మనతోనే అనే నినాదంతో అందరూ ముందుకు వెళ్లాలని ఉండ్రాజవరం పీహెచ్‌సీ వైద్యురాలు ఆర్.ఉషారాణి అన్నా రు. స్థానిక పీహెచ్‌సీ పరిధిలో ప్రపంచ మలే రియా దినోత్సవాన్ని ఉండ్రాజవరంలో శుక్రవారం నిర్వహించారు. జిన్నూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మలకపల్లి పీహెచ్‌సీ వద్ద అవగాహన ర్యాలీ

తాళ్లపూడి: మలకపల్లి, తాళ్లపూడి పీహెచ్‌సీల వద్ద మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. మలకపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ అన్నపూర్ణ, వైద్యాధికారిణి పి.సుచందన, డాక్టర్ హారికా గుప్త, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిడదవోలు డివిజన్
90102 23729 (కొవ్వూరు)
90100 51493 (నిడదవోలు)
90100 68395 (గోపాలపురం)
Office mail : tpgadvt@gmail.com

రైల్వేగోడ నిర్మాణంపై స్థానికుల ఆందోళన



ఇందిరానగర్‌లో రైల్వేగోడ వద్ద ఆందోళన చేస్తున్న స్థానికులు

నిడదవోలు : పట్టణంలో ఇందిరానగర్‌లో రైల్వేగోడను నిర్మించరాదని కోరుతూ స్థానికులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. రైల్వేట్రాక్ పక్కనే ఉన్న రైల్వేగోడకు పూర్వం నుంచి చిన్న ద్వారం విడిచిపెట్టారు. ఈ ద్వారం గుండా బసివిరెడ్డిపేట, ఇందిరానగర్, రాయిపేటకు చెందిన ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రైల్వేశాఖ నిబంధనల మేరకు ఎటువంటి ప్రమాదాలు జరక్కుండా గోడ ద్వారాన్ని మూసివేసేందుకు ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న మూడు వార్డుల ప్రజలు అక్కడకు చేరకుని ద్వారం మూసివేయరాదంటూ ఆందోళనకు దిగారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, సీపీఎం నాయకులు అక్కడకు చేరకుని ఆందోళన చేస్తున్న వారికి బాసటగా నిలిచారు. ఈ విషయాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి దుర్గేష్ రైల్వే అధికారులతో మాట్లాడి నూతనంగా నిర్మిస్తున్న ఆర్వోబీ పూర్తయ్యే వరకు ఆ ద్వారాన్ని మూసివేయవద్దని కోరడంతో ప్రజలు ఆందోళన విరమించారు.